# బోన్‌మారో డోనర్లుగా మారుదాం

**ఆంధ్రజ్యోతి, బెంగళూరు:** రక్తకణాల దానంలో దేశ వ్యాప్తంగా పేరొందిన ధాత్రి సంస్థ తొలిసారి బోన్‌మారో డోనర్లు మారుదామంటూ పిలుపునిచ్చింది. నగరంలో ధాత్రి సంస్థ ప్రత్యేక కార్యక్రమాన్ని గురువారం నిర్వహించింది. అమృత్‌సర్‌కు చెందిన ఆరేళ్ళ ఫర్తేసింగ్ మే 2016లో మజుందార్‌షా కేన్సర్ ఆసుపత్రిలో చికిత్సలు పొందారు. దాతలు కలుసుకునేందుకు ఇదే వేదికగా ప్రత్యేక సమావేశాన్ని ఏ ర్పాటు చేశారు. పేడియాట్రిక్, హెమటో అంకాలజిస్టు డా క్టర్ సునీల్‌భట్ మాట్లాడుతూ ధాత్రి సంస్థ కొన్నేళ్ళుగా రక్తదానంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని ప్రస్తుతం బోన్‌మారో డోనర్‌లుగా మార్చేందుకు తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. 2009లో ధాత్రి ఆరంభం కాగా సంబంధం లేనటువంటి వ్యక్తులనుంచి రక్తకణాలు, అవయవాలను సేకరించేలా వ్యవహరిస్తోంది. 2.11లక్షల మంది స్వచ్ఛందంగా ధాత్రిలో సభ్యులుగా కొనసాగుతున్నారు. ర ఘు రాజగోపాల్, డాక్టర్ నజీహ సెరబ్, డాక్టర్ సూయాంగ్ లు ధాత్రిని ఆరంభించారు. ప్రస్తుతం బోన్‌మారో దాతలను చైతన్యం కలిగించదలిచినట్లు సంస్థ ముఖ్యులు ప్రకటించారు.

ఆంధ్రజ్యోతి Fri, 19 May 2017
epaper.andhrajyothy.com//c/19168260